# హృదయ శుద్ధి కలవారు ధన్యులు

## పాపము యొక్క ప్రారంభము:

*యెషయా 14 : 12 - 15*

*12 తేజోనక్షత్రమా, వేకువచుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు  నరకబడితివి?*

*13 నేను ఆకాశమున కెక్కిపోయెదను దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును ఉత్తరదిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును*

*14 మేఘమండలముమీది కెక్కుదును మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును  అని నీవు మనస్సులో అనుకొంటివిగదా?*

*15 నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే.*

- ***1 .  నేను ఆకాశమున కెక్కిపోయెదను***
- ***2 .  దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును.***
- ***3 .  ఉత్తరదిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును.***
- ***4 .  మేఘమండలముమీది కెక్కుదును.***
- ***5 .  మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును.***

## హవ్వతో సాతాను సంభాషణతో హవ్వ స్వభావము మార్చబడెను.

**ఆదికాండము 3 : 4 - 7**

**4 అందుకు సర్పముమీరు చావనే చావరు;**

**5 ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా**

**6 స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచి దియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలము లలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడ తినెను;**

**7 అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి.**

- **వారి కన్నులు తెరవబడెను కానీ వారు దేవ దూతలవలె మారలేదు, వారు దిగంబరులము అని తెలిసికొనిరి.**
- **వారు దేవుని వాక్యమును కాక సాతాను వాక్యమును విని దిగంబురలమని తెలిసికొనిరి!**

1 . హృదయము గురించి బైబిల్లో ౯౦౦ పైగా ప్రస్తావించుట జరిగింది.

౽ . హృదయము అనగా మన శరీరంలోని అవయవాలకు రక్తము పంపునది కాదు అది మన ప్రాణమునకు కేంద్రమై యున్నది.

3 . యేసయ్య అనేక సార్లు హృదయమును గూర్చి ప్రస్తావించారు.

4 . Mat 5:8

హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

5 . Mat 6:21

నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును.

6 . Mat 15:18 - 19

18 నోటనుండి బయటికి వచ్చునవి హృదయములో నుండి వచ్చును; ఇవే మనుష్యుని అపవిత్రపరచునవని మీరు గ్రహింపరా?

19 దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధసాక్ష్యములు దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును.

దేవుడు హృదయమందు ఏకత్వముకు కోరుకుంటున్నాడు

కీర్తనలు 86:11

యెహోవా, నేను నీ సత్యము ననుసరించి నడచు కొనునట్లు నీ మార్గమును నాకు బోధింపుము. నీ నామమునకు భయపడునట్లు నా హృదయమునకు ఏకదృష్టి కలుగజేయుము.

విభజించబడిన హృదయము కలిగివుండుట ప్రమాదకరము.

1. సొలొమోను ఇశ్రాయేలు అంతటిలో జ్ఞానవంతుడై ఉండెను, మూడు వేలకు పైగా సామెతలు రచించినను, వాటిలో ఒక్కటి కూడా పాటించక, స్త్రీ లోలుడై, అన్య దేవతలకు మ్రొక్కి భ్రష్టుడైపోయెను.

2. సంసోను కండలు తిరిగిన బలమును కలిగివున్నాను తన హృదయమందు స్త్రీలోలుడై ఉండెను.

3. యూద ఇస్కరియోతు సృష్టికర్త పాదాల వద్ద వాక్యముని విని, అద్భుత శక్తిని కలిగినను తన హృదయమందు వెండిని ఆరాధించువానిగా ఉండెను.

మంచి ఫలమును ఫలించు హృదయం దేవుని కలిగి వున్నా ఏదెను తోటకు సాదృశ్యము.

- మొదటి ఆదాము యొక్క అవిధేయతను బట్టి ఏదెను తోట నుంచి బయటపెట్ట బడెను, రెండవ ఆదాము (క్రీస్తు) విధేయతను బట్టి ఆతోటను మన హృదయములో ఉంచెను.

మనము ఫలించాలి. - యోహాను 15 : 8

- ✓ మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.

- ✓ ఫలించువారు ఆయన శిష్యులు అనగా విని బ్రతుకులు మార్చుకున్న వ్యక్తులు, ధనవంతుడు విని బహు ధనవంతుడైనందున సృష్టికర్తను విడచి వెళ్లెను.

# దేవునికి అసహ్యమైన ఏడు రాజ్యములు.

నిర్గమ 34: 11 - 14

11 నేడు నేను నీ కాజ్ఞా పించుదానిననుసరించి నడువుము. ఇదిగో నేను అమోరీ యులను కనానీయులను హిత్తీ యులను పెరిజ్జీయులను హివ్వీయులను యెబూసీయులను నీ యెదుటనుండి వెళ్ల గొట్టెదను.

12 నీవు ఎక్కడికి వెళ్లుచున్నావో ఆ దేశపు నివాసులతో నిబంధన చేసికొనకుండ జాగ్రత్తపడుము. ఒకవేళ అది నీకు ఉరికావచ్చును.

13 కాబట్టి మీరు వారి బలిపీఠములను పడగొట్టి వారి బొమ్మలను పగులగొట్టి వారి దేవతా స్తంభములను పడగొట్టవలెను.

14 ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషముగల యెహోవా; ఆయన రోషముగల దేవుడు.

జయించువారికి  దేవుడిచ్చు గొప్ప ఆధిక్యత ఆయనతో కలిసి సింహాసనమునందు కూర్చోవటమే.

ప్రకటన 3:21

నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.

- ✓ పరలోకములో కొందరు దేవునికి దూరముగాను కొందరు దేవునికి దగ్గరగాను వున్నారు ఆయన  సింహాసనము సీయోను పర్వతముపై వున్నది.
- ✓ ఆ సీయోను పర్వతముపై గొర్రెపిల్లతో వున్న 144 ,000 కొన్ని గొప్ప లక్షణాలను కలిగి వున్నారు .

ప్రకటన  14:1

మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱపిల్ల సీయోను పర్వతముమీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి.

ప్రకటన 14:3 - 5

3 వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దలయెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు; భూలోకములోనుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు.

4 వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు;వీరు దేవుని కొరకును గొఱ్ఱ పిల్లకొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు.

5 వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనింద్యులు.

ఒక్క మాటలో చెప్పాలంటే వీరు పరిశుద్ధమైన హృదయమును కలిగి వున్నారు.

- నైతిక విలువలు కలిగి వివాహ వ్యవస్థపై మంచి జీవితం కలిగి వున్నారు.
- గొర్రె పిల్ల ఎక్కడి వెళ్ళితే అక్కడికి వెంబడించుచున్నారు.

# ఎవరు ఎక్కగలరు ఆ పరిశుద్ధ సీయోను పర్వతమును.?

కీర్తనలు 15:1 -5

యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగినవాడెవడు? నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగిన వాడెవడు?

2 యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచుహృదయపూర్వకముగా నిజము పలుకువాడే.

3 అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడుతన పొరుగువానిమీద నింద మోపడు

4 అతని దృష్టికి నీచుడు అసహ్యుడు అతడు యెహోవాయందు భయభక్తులు గలవారినిసన్మానించును అతడు ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు.

5 తన ద్రవ్యము వడ్డికియ్యడు నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనడుఈ ప్రకారము చేయువాడు ఎన్నడును కదల్చబడడు.

- ✓ వీరు హృదయ శుద్ధి కలిగినవారై గొర్రె పిల్లతో కలిసి పరిపాలించువారీగా వున్నారు.
- ✓ పాలు తాగు వారు సింహాసనాసీనులై పరిపాలించారు, పరిపక్వత కలిగిన ఆయన జనాంగము మాత్రమే సరి అయిన హృదయము కలిగి ప్రభువుతో కలసి పరిపాలిస్తున్నాడు.